# ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 15 సంచిక : 305 గురువారం 25-06-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## కడపలో పెట్రేగి పోతున్న సబ్ రిజిస్టర్‌లు

### ఎవరి భూములు ఎవరకైనా రిజిస్టర్ చేస్తాం అంటున్న సబ్ రిజిస్టర్‌లు



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

కడపలోని రిజిస్ట్రేషన్ అధికారులు అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టే పనిలో బిజీ బిజీగా ఉంటున్నారు ముఖ్యంగా తకరారు భూములను అప్పనంగా రిజిస్టర్ చేయడం లో అరితేరిన అధికారులు తమ వక్రబుద్ధి తో భారీగా ముడుపులు తీసుకుంటున్నారు. కడపలో గల ఆర్వో మరియు కడప రూరల్,వేంపల్లి జమ్ములమడుగు ప్రతి పనికి ఓ రేటు పిక్స్ చేసి వసూళ్లు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అంతా అవినీతి మయమైపోయింది పైసలిస్తే ఎలాంటి తకరారు భూములనైనా ప్రభుత్వభూములనైనా గంటలోపే రిజిస్ట్రేషన్ పక్రియ ముగిస్తారు సబ్ రిజిస్ట్రార్ మరియు సీనియర్ అసిస్టేంట్ చాకచాక్యంగా తమదైన శైలిలో డాక్యుమెంట్లను రెడీ చేసి వారికీ అప్పగిస్తారు ఇలాంటి రిజీస్ట్రేషన్లు మార్చి 5 '2025 న వేలుగులోకి వచ్చాయి వివరాల్లోకి వెలితే

ఖాజీపేట మండలం చెముళ్లపల్లె విలేజ్ లో సర్వేనంబర్ 393-1,393-3,394 లలో అక్రమ రిజిస్టర్ లు20 లక్షలకు బేరం కుదుర్చుకునీ రిజిస్ట్రేషన్లు కానిచ్చారు ఈతతాంగం వెనుక కడప డీఆర్ పీవీన్ బాబు హస్తం ఉన్నట్లు సమాచారం ఆభూమి అసలైన భూ యజమానికి గత ఐదుసంవత్సరాలనుండీ రేవేన్యు అదిఖారు ముప్పుతిప్పలు పడుతుంటే ఈమద్యనే ఆయనకు కోర్టు సానుకూలంగా తీర్పు వేలువరించింది అయితే రెవేన్యూ అదిఖారులు అసలైన భూ యజమానికీ కాకుండా సబరిజిస్టర్లు నాసిర్ రాజశేఖర్ ల చే భారీగా ముడుపులు తీసుకుని చేసారని తేటతెల్లమయింది అగ్రికల్చర్ ల్యాండ్ నీ ప్లాట్లు గా ఎలాచేస్తారండీ ల్యాండ్ సబ్ డివిజన్ కాలేదు ల్యాండ్ కన్వర్సన్ కాలేదు అన్న ప్రశ్నలకు జవాబులే లేకుండా పోయాయి.మార్చి 5న ఏడుగురి పేరుమీద ఒక్కొక్కరి కి 9-5 సెంట్లు ప్రకారం 1814/2025 ,1814/2025 ,1817/2025 ,1819/2025,1820/2025,1821/2025 ,1822/2025 ,భూమీని వేరేవారికి రిజిస్ట్రేషన్లు చేశారు సామాన్యులు ఆపీసీకు వెళ్ళి రిజీస్ట్రేషన్లు చేయమని సబ్ రిజిస్ట్రార్ అడిగితే సవాలక్ష ప్రశ్నలు గుచ్చిగుచ్చి మరి అడుగుతారు మరి ముడుపులిచ్చిన వారికైతే ఆపీసీకురాగానే అదిఖారుబే సలాం కొట్టి సకల మర్యాదులు చేసి వాళ్ళపని గంటలోపే చేసేస్తారు కడప రూరల్ సబ్ రిజీస్ట్రార్ అదిఖారులు. ఎంత అద్వాన్నంగా అదిఖారులు తయారయ్యారంటే ముందురోజు రెవేన్యూ అదిఖారులు సర్టిపికేట్ ఇవ్వడం ఆమరుసటిరొజే సబ్ రిజిస్ట్రార్ రిఖార్డులు పరిశీలించకుండా రిజీస్ట్రేషన్ ప్రక్రియ పూర్తీ చేయడం ఆశ్చర్యం వేస్తుంది అంటే ముడుపులిస్తే ఏపనైనా వెంటనే చేస్తారనేది అందరికీ అర్థమై పోతుందని బాదితుడు గోపాలరెడ్డీ మీడియాతో వాపోయారు.వెంటనే ఆతప్పడు రిజిస్ట్రేషన్లను రద్దుచేసి బాదితులకు న్యాయం చేయాలనీ అదేవిధంగా ఆరిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజీస్ట్రార్ మరియు సీనియర్ అసిస్టెంట్ల పై పూర్తీ విచారణ చేసి తగు చర్యలు తీసీకోవాలనీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ గారికీ రెవేన్యు శాఖ ముఖ్యకార్యదర్శికీ దృష్టికి తీసుకెలుతున్నార ని తెలిసింది..

**కడప అర్బన్ ఎస్సార్ లో అక్రమ రిజిస్ట్రేషన్లు..**

**డీఆర్ కనుసన్నల్లోనే అక్రమాలు జరిగాయా**

**ప్రతిపైలుకూ లక్ష ప్రతి ఆపీసునుండీ లక్ష ఆయనకు ఇవ్వాల్సిందేనా..** కడప జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి ప్రతి పనికి ఓరేటు పిక్స్ చేసి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కూడా ఇదేతంతు కొనసాగూతూఉంది ..ముఖ్యంగా తకరారు భూములు ..కోర్టులో పెండింగ్ ఈన్న భూములను పెద్దమొత్తంలొ ముడుపులు దండుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తూ అదిఖారులు కోట్లు కూడబెట్టేపనిలో బిజిబిజిగా ఉన్నారు. ఇంత జరగుతున్నా కూడా ఉన్నతాదిఖారులు మాత్రం తమకు రావాల్సిన ముడుపులు మాకు అందితే చాలన్నట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా అంతటా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**కడప అర్బన్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు ఇవే..**

కడప అర్బన్ కార్యాలయంలో తప్పుడు ధృవపత్రాలు పెట్టి ర్యాటిఫికేషన్ పద్దతిలో మరియు గిఫ్ట్ డీడీ లను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారు వీటన్నిటి కడప జిల్లారిజిస్ట్రార్ పొట్టిసంతకం చేసి పైలు పంపితే అర్బన్ సబ్ రిజిస్ట్రార్ హరి రిజిస్ట్రేషన్లు చేసేసి ఇద్దరు ముడుపులు దండుకున్నారని విశ్వాసనీయ సమాచారం ఇక వివరాల్లోకి వేళితే ..20215/2024, 19334/2024, 20256/2024 ,20917/2024, 20688/2024,19179/2024,19670/2024,119064/2024,20912/2024,20589/2024,19178/2024, దానవిక్రయం కింద 20540/2024, 20539/2024, 20918/2024, 20933/2024, 20283/2024, 19444/2024,16215/2024 ,18492/2024, 16799/2024 ,474/2024,6437/2024, 18392/2024, 18391/2024, 18390,/2024,మరియు ఈసంవత్సరం 7542/2025 తప్పుడు ధృవపత్రాలు పెట్టి భారిగా ముడుపు తీసుకుని నికింత నాకింత అనే రితిలొ లక్షలు చేతులు మారినట్లు కడప జిల్లా కేంద్రంలో ఆరోపణలు వస్తున్నాయి

**కంచె చేనుమేస్తే కాపేమి చేయగలరు..**

జిల్లావ్యాప్తంగా 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి అన్నిచోట్ల కూడా ప్రతి పనికీ ఓరేటు పిక్స్ చేసి ప్రైవేటు వ్యక్తులచేత అక్రమంగా వసూళ్ళకు పాల్పడుతున్నారని వివిద పత్రికల్లొ మరియ టివి చానల్లలొను వార్తలు వస్తున్నాకూడా జిల్లా రిజిస్ట్రార్ మరియు డి ఐ జి లు వార్తలు ఆదారంగా ఆయా ఆపిసులనుండి ముడుపులు తీసుకుని తూతూమంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకుంటున్నారు అన్ని విషయాలు తెలిసినా కూడ జిల్లా అదిఖారి పి వి యన్ బాబు సైలెంట్ గా ఎందుకుంటున్నారబ్బా అని కొందరు వివరాలను పరిశిలన చేయగా ఆయన బండారం బయటకు పొక్కిందీ ఆయనకు ముడుపులు ఇస్తే సబ్ రిజీస్ట్రార్లు ఎటువంటి భూములకైనా ఓకే చేప్పేస్తారంట భూములవిలువలు కోటి పైన విలువలు ఉంటే డీ ఆర్ సంతకం పెట్టాక రిజీస్ట్రేషన్ లకు పచ్చజండా ఉపినట్లేనంట ఆకోవలోని రిజిస్ట్రెషన్లే కడప అర్బన్ రిజిస్ట్రార్ కార్యలయంలొ జరిగిన తప్పుడు రిజిస్ట్రెషన్లు ..ఎటువంటి ఆధారం లేకుండా రామరాజు పల్లి సర్వేనెంబర్ 116/3 కడప రూరల్ సబరిజిస్టార్ రాజశేఖర్ 13012/2024;11346/2024;11347/2024 ఈ దస్తావేజులన్నిటిలో కూడా తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ జరిగినట్లు విశ్వాసనీయ సమాచారం...అక్రమరిజీస్ట్రెషన్లు చేస్తేవారి పై చర్యలు తీసుకొవాల్సిన జిల్లా అదిఖారే కాసులకు కక్కుర్తిపడి అందినకాడికి దోచుకొవడం వల్ల """యదారాజా తదాప్రజా అన్నట్లు""" సబ్ రిజీస్ట్రార్లందరు అమ్యమ్యాలకు అలువాటు పడినట్లు పలువురు ఆరోపణలు చేస్తున్నారు ఇప్పుడైన రెవెన్యూ మినిస్టర్ మరియు ఆశాఖ ఐజి లు వెంటనే కడప జిల్లాలో జరిగిన అక్రమరిజిస్ట్రేషన్లపై విచారణ జరిపి భాద్యులైన అదిఖారులపై చర్యలు తీసుకుంటారో వదిలేస్తరా వేచిచూడాల్సిందే....

## పెద్ద బాడిసె పుస్తకావిష్కరణ..




(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

అద్భుతమైన చరిత్రకు, అభ్యుదయ పోరాటాలకు, నెలవు కరీంనగర్ అని, విశ్వకర్మల వృత్తి పనిముట్లను అక్షరబద్దం చేసి ఒక చారిత్రక కావ్యంగా పెద్ద బాడిసెను అందించారని గంటా మనోహర్ రెడ్డి అన్నారు.భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సాహిత్య సభకు ముఖ్య అతిథిగా హాజరై కరీంనగర్ కు చెందిన కవి,ఆంగ్ల ఉపాధ్యాయులు మియాపురం శ్రీనివాస్ రచించిన పెద్ద బాడిసె కవితా సంపుటిని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం సేద్యోపకరమైనదని,మరుగున పడిన ఎన్నో వస్తువులను మన ముందుంచారని అన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కూకట్ల తిరుపతి మాట్లాడుతూ ఆధునిక యాంత్రికీకరణ చేతివృత్తుల వారి జీవితాలను దెబ్బతీసాయని ,విశ్వకర్మలు వాడే పనిముట్లన్నిటిని పరిచయం చేయడం అభినందనీయమని అన్నారు. ఆత్మీయ అతిథిగా హాజరైన ఆంగ్లకవి గందె పరుశురాం రావు మాట్లాడుతూ భవిష్యత్ తరాల వారికి ఉపయోగపడేలా అనేక వస్తువులను చక్కగా కవితా రూపంలో వివరించారని తెలిపారు.ప్రధాన వక్తగా హాజరైన కవి, అధ్యాపకులు ఎర్రోజు వేంకటేశ్వర్లు పుస్తకాన్ని పరిచయం చేశారు.గుహ నుండి గృహంలోకి తీసుకొచ్చింది విశ్వకర్మలేనని తెలిపారు. పెద్దిరాజు సత్యనారాయణ రాజు ఆహ్వానం పలికిన కార్యక్రమంలో అన్నాడి గజేందర్ రెడ్డి , కాళిదాసు,కసిరెడ్డి జలంధర్ రెడ్డి,తడిగొప్పుల కుమారస్వామి,చిమ్మని చంద్రశేఖర్ జి.హన్మయాచారి, కొండ దినేష్,జి.రాజమల్లయ్య, సందెవేని నరేంద్ర,కట్ట శ్యామ్ సుందర్,రాపర్తి వెంకటేశ్వర్లు, గూడెపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీలో ప్రజల హక్కుల కాలరాత

### 1975 జూన్ 25 భారత్‌లో చీకటి రోజు

2లో

## ఎంపీ, ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.డి. రాంకుమార్

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పార్లమెంట్ సభ్య రాలు డాక్టర్ కడియం కావ్య మరియు స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని హనుమ కొండ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ మర్యాద పూర్వకంగా కలియడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య హనుమకొండ జిల్లాలో అన్ని ఆరోగ్య సూచికలలో ముందుం డేలా చూడడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయా లని, ఎన్సిడి కార్యక్రమంలో భాగంగా బిపి షుగర్ తో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు.ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆరోగ్య ఉపకేంద్ర భవనాల స్థల సేకరణ మరియు నిర్మాణం గురించిన వివరాలను పార్లమెంట్ సభ్యులకు వివరించారు.





## పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అందరి సహకారం అవసరం..

### ఎస్ఐఆర్-2026 విజయవంతానికి ప్రతి ఒక్కరూ తోడ్ప డాలి..

### డబుల్ ఓట్లపై చట్టపరమైన చర్యలు తప్పవు...జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఓటరు జాబితాను మరింత ప్రామాణికంగా,పారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమానికి ప్రజలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కోరారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఐఆర్-2026 అమలు విధానం, ఎన్యుమరేషన్ ప్రక్రియ,ఓటర్ల బాధ్యతలపై సమగ్ర వివరణ అందించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి ప్రత్యేక ప్రజెంటే షన్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారం పూరించే విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సరైన సమాచారం చేరవేసే విషయంలో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎస్ఐఆర్‌పై అపోహలు, అనుమానాలు తొలగించి అవగాహన పెంపొందించడం లో మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఓటరూ ఈ ప్రక్రియలో భాగస్వా మి అయ్యేలా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో నిర్వహించిన ముందస్తు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సానుకూల ఫలితాలను ఇచ్చిందన్నారు. వరంగల్ పశ్చిమలో 68 శాతం, పరకాలలో 87 శాతం మేర మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని చెప్పారు. వాటిని పూర్తిగా నింపి తిరిగి సమర్పించడం ద్వారా ఓటర్లు తమ వివరా లను ధృవీకరించు కోవాలని సూచించారు. అవసరమైన చోట బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు మార్గనిర్దేశం చేస్తారని తెలి పారు.

మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లు, బహుళ ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం సవరిస్తామని చెప్పారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉండటం లేదా తప్పుడు వివరాలు సమర్పించ డం చట్టవిరుద్ధమని, సంబం ధిత వ్యక్తులపై నిబంధనల మేరకు క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుం దని హెచ్చరించారు. ఎస్ఐ ఆర్‌కు సంబంధించిన సందే హాల నివృత్తి కోసం జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, 1800 425 1126 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేకరించిన వివరాలను అనంతరం ఆన్ లైన్‌లో నమోదు చేసి పరిశీలన చేపడతామని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపే తం చేసేలా ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించ డమే ఎస్ ఐ ఆర్ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ఎస్ఐఆర్-2026 విజయవంత మవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్ఓ కె. శ్రీనివాస్, డీపీఆర్ఓ అయూబ్ అలీ,ఆర్డీవో వెంకటేష్ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో లెడ్‌పై అవగాహన సదస్సు..




ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణయాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా వారు ఆరోగ్యంగా ఉండాలని తద్వారా సంపూర్ణంగా లక్ష్యాలను చేరుకుంటారని పోతరాజు హరి ప్రసాద్, ఐఏఎస్, అదనపు కలెక్టర్, కరీంనగర్, ఎన్.ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ జిల్లా విద్యాధికారి (FAC) కరీంనగర్ తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ,టెక్నో పాఠశాలను లెడ్ పై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లా డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరం లో ముఖ్యంగా పిల్లలలో సీసం (లెడ్) పేరుకుపోవడాన్ని లీడ్ పైజనింగ్ అంటామని దీని వలన మెదడు, కాలేయం, మూత్రపిండాలు దెబ్బ తింటాయని ఇది కలుషిత మైన గాలి, పాత పాయింట్లు, నీరు మరియు ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఎమర్జెన్సీలో ప్రజల హక్కుల కాలరాత

## 1975 జూన్ 25 భారత్‌లో చీకటి రోజు




స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన కాలమది. ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 1975 జూన్ 25న అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన మరిచి పోలేని దినమది. ఎమర్జెన్సీ అమలైన ఆ 21 నెలలు స్వతంత్ర భారత చరిత్రలో వాస్తవంగా చీకటి రోజులు. అంతకు ముందు దేశంలో రెండు సార్లు అత్యవసర పరిస్థితి విధించారు. తొలిసారి 1962లో చైనాతో యుద్ధం, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలోనూ అత్యవరసర పరిస్థితి ప్రకటించారు. కానీ మూడవ సారి యుద్ధమేదీ లేకపోగా, 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఏకపక్షంగా వ్యవహరించి దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని విధించారు. అంతర్గత అలజడి పేరుతో ఎమర్జెన్సీ విధించిన నాటి ప్రధాని ఇందిరా గాంధీ... తన రాజకీయ ప్రత్యర్థులను జైలుకు పంపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదస్పదమైన నిర్ణయాల్లో ఈ అత్యవసర పరిస్థితి ఒకటి. ఇందిర సిఫార్సుతో రాజ్యాంగం లోని ఆర్టికల్ 352 (1)లోని అంతర్గత అత్యవసర పరిస్థితి నిబంధన వినియో గించుకుని నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ 1975 జూన్ 25 అర్ధరాత్రి 11.45 నిమిషాలకు ఎమర్జెన్సీ విధిస్తున్నట్టు ప్రకటించారు. జాతీయ అత్యవసర పరిస్థితిలో ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు అప్రకటిత నియంతృత్వ పాలనలో దేశం చేదు అనుభవాలు అనుభూతులు, అనుభూతులను చవి చూసింది. అందుకే జూన్ 25ను భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా అభివర్ణిస్తారు.

అత్యయిక స్థితి విధించిన వెంటనే ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేశారు. జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే ఆడ్వాణీ, జార్జ్ ఫెర్నాండెజ్, చరణ్ సింగ్, మొరార్జీ దేశాయ్, నానాజీ దేశ్‌ముఖ్, మధు దండావతే, రామకృష్ణ హెగ్డే, సికందర్ భక్త్, హెచ్‌డీ దేవెగౌడ, అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్, రామ్ విలాస్ పాస్వాన్, సుబ్రమణ్య స్వామి, లాలు ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్.. ఇలా ప్రతిపక్షాల నేతల తో దేశ భద్రతకు ముప్పుందంటూ వారిని జైల్లో పెట్టడం జరిగింది. ఎన్నికల వాయిదా, ప్రభుత్వ వ్యతిరేకతను అణచి వేయడం, పత్రికలపై నియంత్రించడం లాంటి చర్యలను చేపట్టారు. ఇది 1977 మార్చి 21 వరకు 21 నెలలపాటు కొనసాగింది. ఆదేశాల ద్వారా పరిపాలిస్తూ ఎన్నికలను నిలిపివేసి, పౌరహక్కులు అడ్డుకునే అధికారాన్ని రాష్ట్రపతి ద్వారా అత్యవసర పరిస్థితి ప్రధాన మంత్రికి అందించింది. అంతకు ముందు 1971 సాధారణ ఎన్నికల్లో గరబీ హఠావో నినాదంతో 352 పార్లమెంటు స్థానాలను ఇందిర సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. మరోవైపు రాజ్యసభలోనూ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉంది. తిరుగులేని మెజార్టీతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యింది. ఇదే సమయంలో ప్రాంతీయ పార్టీలు సైతం వివిధ రాష్ట్రాల్లో బలపడటం... రాజకీయంగా, ఆర్థికంగా అవి స్వతంత్రంగా వ్యవహరించడంతో ఇందిరా గాంధీని కలవరపెట్టాయి.

అలాగే మౌలికాంశాలైన ప్రాథమిక హక్కులు లాంటివి ప్రభావితం చేస్తున్నప్పుడు రాజ్యాంగాన్ని పార్లమెంటు సవరించ కూడదని ప్రఖ్యాత గోలక్ నాథ్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ తీర్పును రద్దుచేస్తూ ఇందిర నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రాథమిక హక్కులను ప్రభావితం చేసేలాంటి రాజ్యాంగ సవరణలు కూడా చేయొచ్చని నిరూపించింది. దీంతో న్యాయ వ్యవస్థను ప్రభుత్వ నియంత్రించి నట్టయ్యింది. ఇందిరా గాంధీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ 1973-75 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాజకీయ ఆందోళనలు చెలరేగాయి. వీటన్నింటిలోనూ డిసెంబరు 1973 నుంచి మార్చి 1974 వరకూ గుజరాత్‌లో సాగిన నవ నిర్మాణ్ ఉద్యమం చెప్పుకోదగ్గది. ఇది ఎంతలా అంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం చినికి చినికి గాలివానగా మారి ప్రభుత్వాన్ని రద్దుచేసేదాకా సాగింది. తత్ఫలింగా ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ రాజీనామా చేయడంతో రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. ఇదే సమయంలో మరింత శక్తిని ఎన్నికైన పరిపాలకుని చేతిలో పెట్టాలంటే రాష్ట్రపతి పాలనే మేలు అంటూ కొంత మంది కాంగ్రెస్ నేతలు సూచించారు.

ఇదే సమయంలో బిహార్‌లో కూడా అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమం తీవ్రమైంది. అధిక ధరలు, అవినీతికి వ్యతిరేకంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. జేపీ ఇచ్చిన సంపూర్ణ క్రాంతి పిలుపునకు స్పందిస్తూ దేశ వ్యాప్తంగా ప్రజలు శాంతియుత నిరసనలు కొనసాగించారు. ఎమర్జెన్సీకి ముందు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి రాయ్‌బరేలీ స్థానం ఇందిర గెలిచారని, ఆ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆమె ప్రధాన ప్రత్యర్థి రాజ్ నారాయణ్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదంటూ 1975 జూన్ 12న అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అయితే ఆమె రాజీనామా చేయకుండా హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జూన్ 25న జస్టిస్ కృష్ణ అయ్యర్ అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తూ ఇందిర ప్రధాని పదవిలో ఉండొచ్చని, కాకపోతే తుది తీర్పు వెలువడే వరకు ఎంపీగా కొనసాగ కూడదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో మాట్లాడవచ్చు కానీ ఓటు వేసే అధికారం ఆమెకు ఉండదని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధింపుతో 1975 జూన్ 25న జరిగిన తప్పిదాన్ని 1977 మార్చి 21న ప్రజలు తమ తీర్పుతో సరిచేశారు. 1977 మార్చి ఎన్నికలలో ఇందిర ఘోర పరాజయంతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**

# ఎస్‌బిఐ కొలువు సాధించిన గొల్లపెల్లి యువకుడు



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టు జగిత్యాల**

జగిత్యాల, జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన ఓరగంటి కొమురయ్య - లక్ష్మి దంపతుల కుమారుడు ఓరగంటి కుమార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జూనియర్ అసోసియేట్ గా ఎంపికై సత్తా చాటారు. కఠోర శ్రమ, పట్టుదలతో ప్రిపేర్ అయిన ఓరగంటి కుమార్, లక్షల మంది పోటీపడే ఎస్బిఐ క్లర్క్ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదలైన తుది ఫలితాల్లో ఆయన ఎంపికయ్యారు. "గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన నాకు ఇది గొప్ప అవకాశం. నాన్న కొమురయ్య, అమ్మ లక్ష్మి గారి ఆశీర్వాదం, ప్రోత్సాహంతో ఈ విజయం సాధించాను. యువత కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాలనుకున్నాను" అని ఓరగంటి కుమార్ తెలిపారు. త్వరలో హైదరాబాద్ రీజియన్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఓరగంటి కుమార్ విజయం పట్ల తల్లిదండ్రులు, గొల్లపెల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

**సుల్తానాబాద్, ప్రత్యక్ష సాక్షి**

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు, బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు బుధవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రజలకు అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, బోనాల ఉత్సవాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదమూడవ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం,ఉపాధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్తేం రవి, మాజీ కౌన్సిలర్, మాజీ ఎంపిటిసి కంకణాల ఆశాలు,గుర్రాల శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్, డైరెక్టర్ లు కంకణాల కనకయ్య, భూతగడ్డ కనకయ్య, ఉస్తేం



లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేని రవి,డైరెక్టర్ లు మాజీ సంఘం డైరెక్టర్ ఉస్తేం రవి,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, కర్ణాకర్,చొప్పరి శ్రీనివాస్, చీకట్ల రాజయ్య, కంకణాల రాకేష్, ఉస్తేం శ్రీనివాస్, రెడ్డి సమ్మయ్య,కొలిపాక రమేష్, చొప్పరి రాయలింగం, గుర్రాల కిరణ్, చోక్కల్ల సాయికిరణ్ చొప్పరి వెంకటేష్,ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# యాంటీ నార్కోటిక్స్ & డ్రగ్స్ అవగాహన కార్యక్రమం..




**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులకు యాంటీ నార్కోటిక్స్ మరియు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి పోలీస్ ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక పరంగా తీవ్రమైన నష్టాలు కలుగుతాయని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, మంచి భవిష్యత్తు కోసం చెడు అలవాట్లు మరియు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

అలాగే, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖకు సహకరించి, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.

# డైయల్ యువర్ ఈఈ కార్యక్రమంలో 9 ఫిర్యాదులు

## మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తాం... ఈ ఈ చంద్రనాయక్

**(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)**

డివిజన్ వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులందరికీ మెరుగైన విద్యుత్ సౌకర్యాలను అందిస్తామని బుధవారం హిందూపురం విద్యుత్ డివిజన్ ఎజిక్యూటివ్ ఇంజనీర్ చంద్రనాయక్ తెలిపారు ఈ సందర్భంగా స ఆయన మాట్లాడుతూ మడకశిర సబ్ డివిజన్లోని ఐదు మండలాల లోని వివిధ గ్రామాల ప్రజల నుండి బోనిన్ కార్యక్రమం జరిపి నేరుగా రైతుల నుండి ఫిర్యాదులు విన్నామని వాటిని వెంటనే పరిష్కారం చూపి అందరికీ మెరుగైన విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తామని ఆయన తెలిపారు పిర్యాదులు వచ్చిన 9 లో మడకశిర 5 గుడిబండ 1అగళి 1 రోళ్ల 2 మొత్తం 9 పిర్యాదులు వచ్చినట్లు హిందూపురం విద్యుత్ శాఖ ఈ ఈ చంద్రనాయక్ మీడియాకు తెలిపారు.



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ఆలయ ఏడవ వార్షికోత్సవం పురస్కరించుకొని బుధవారంహొహొశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది మూడు రోజుల నుంచి వార్షికోత్సవం 7వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయని కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు మహాజన్ నర్సింలు తెలిపారు కళ్యాణ మహోత్సవ అనంతరం తీర్థప్రసాదాలు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మహాజన నర్సింలు ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ మంచాల రవీందర్ శివకుమార్ లవ్ కుమార్ దుంతుల రాజకుమార్ చింతకింది హనుమంత్ ప్రసాద్ దొంతుల సుధాకర్ కమిటీ వారు సేవా కార్యకర్తలు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు యూనిఫాంలు.. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ.

**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టు జగిత్యాల**

ధర్మపురి పట్టణంలోని5వ వార్డు అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు యూనిఫాంలు మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి అవసరమైన సౌకర్యాలు, విద్యా సామగ్రి అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చిన్నారులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అంగన్వాడి చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేయడం ద్వారా వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం లభిస్తుందని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించడం వల్ల కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించేందుకు అవకాశం



కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని కలెక్టర్‌కు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు వినతి..



**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)**

జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీని ప్రైవేట్ పాఠశాలలు ఇవ్వడం లేదు వెంటనే 100% రాయితీలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈరోజు బీసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ , బీసీ యువజన సంఘం నాయకులు మాదాసు , సంజీవ్ , బీసీ విద్యార్థి సంఘం నాయకులు కుటుంబ ఆదర్శ్ కలిశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాలని ఆదేశాలు జారీ చేయగా దానికి అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇయ్యగా ప్రైవేట్ పాఠశాలలు పూర్తిస్థాయిలో ఫీజు మాఫీ చేయడం సాధ్యం కాదని 10 నుండి 20% మాత్రమే మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది సమాజానికి ఉపయోగపడే జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య ఎంతైనా అవసరం ఉంది కావున పూర్తిస్థాయి ఫీజులు మాఫీ చేసే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది.

# అంగడి బజార్లో స్టార్ హాస్పిటల్ ప్రారంభం..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని నూతనంగా స్టార్ హాస్పిటల్ బుధవారం రోజున కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ హాస్పిటల్ కోటగిరి మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కోటగిరి అంగడి బజార్ దగ్గర మెయిన్ రోడ్డుకు ప్రారంభించారు స్టార్ హాస్పిటల్ అత్యాధునిక సదుపాయాలతో తక్కువ ఖర్చుతో నాణ్యత అయిన వైద్యం అందించాలని సర్వద్ధంతో స్టార్ హాస్పిటల్ వారు బోధన్, నిజామాబాద్ హాస్పిటల్లో చాలక వైద్య సదుపాయాలు మరియు క్లారిఫైడ్ డాక్టర్లతో క్లారిఫైడ్ సవ్వలతో ఇప్పుడు మన కోటగిరిలో ప్రారంభం చేయబడింది డాక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం పోతంగల్ లో ఉచిత ఓపి చూడబడును అదేవిధంగా ప్రతి బుధవారం కోటగిరిలో ఉచిత ఓపి చూడబడును ఈ హాస్పిటల్లో మా సేవలు



జిపి వైద్యం ,డయాబెటిస్ బీపీ నియంత్రణ, గుండె, కిడ్నీ ,గ్యాస్ట్రో, థైరాయిడ్ ,వ్యాధులు అస్తమా, అలర్జీ ,శ్వాసకోశ ,సమస్యలు పిల్లల వ్యాధులు, ఇంజక్షన్లు, డ్రిప్స్ ,నేవిలైజేషన్, ఈ కార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ స్టార్ హాస్పిటల్ డాక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేవుడిని చూద్దాం.. రండి

మనుషులుగా మనమందరం భగవంతుడి బిడ్డలం. దేవతల అనుగ్రహంతోనే మన జీవితాల్ని సార్థకం చేసుకునే ప్రయత్నం చేస్తుంటాం. ఈ క్రమంలో ఎవరి ఇష్టదైవాలు కొలువైన ఆలయాలకు వారు వెళ్లటం, అర్చనలు చేయించుకోవటం, దేవతలను ప్రార్థించటం సర్వసాధారణంగా జరుగుతుంది. కొలిచే దేవత ఎవరైనప్పటికీ ఆలయ సందర్శన మనందరి జీవితాల్లో ఓ భాగం. గుడికి వెళ్లటం ద్వారా మనకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. కొండంత అండ మన చెంతనే ఉందన్న ధైర్యం కలుగుతుంది. ఇక అంతా మంచే జరుగుతుందన్న భరోసా లభిస్తుంది. ఇదంతా జరగటం వెనుక ఎన్నో ఆధ్యాత్మిక రహస్యాలు దాగున్నాయి.

ఆగమశాస్త్రాలతోపాటు పురాణాలు, శాస్త్రాలు సందర్భానుసారంగా ఆలయాలను సందర్శించుకునే విధానాన్ని, అనుసరించవలసిన నియమాలను పేర్కొంటున్నాయి. వీటన్నిటిని అవగాహన చేసుకోవాలి. మనం గుడికి వెళ్లకపోతే దేవుడు కోపిస్తాడని అనుకోవాల్సిన అవసరం లేదు. గుడికి వెళ్లకపోతే మంచి జరగదనో, శాపం తగులుతుందనే భయంతోనో ఆలయాన్ని సందర్శించాల్సిన పని లేదు. చెయ్యాల్సిందంతా విధివిధానంగా, త్రికరణశుద్ధిగా చేసి మనం ఆలయానికి వెళ్లామా లేదా? స్వామిని దర్శించుకున్నామా లేదా? అని మాత్రమే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అప్పుడు స్వామి తప్పకుండా మన గోడు వింటాడు. మనల్ని కరుణిస్తాడు. బాధలు తీరుస్తాడు.

ఆలయానికి ఎందుకు వెళ్లాలి?: ఆలయానికి వెళ్లడమంటే దేవుడిని భౌతికనేత్రాలతో చూడటం, మొక్కులు చెల్లించుకోవటం, అర్చనలు చేయించుకోవటం, తీర్థప్రసాదాలు స్వీకరించటం, మనకు అంతా మంచే జరగాలని కోరుకోవటం%ఔ% ఇవి మాత్రమే కాదు. ఇవన్నీ మనం పాటించే కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, విధివిధానాల్లో భాగం మాత్రమే. దైవదర్శనం కోసం మనం ఏర్పాటుచేసుకున్న వ్యవస్థలో ఇవన్నీ అంతర్లీనంగా సాగుతాయి. వీటన్నిటి వెనుకా దాగి ఉన్న పరమార్థాన్ని తెలుసుకుని దైవదర్శనం చేసుకోవాలి. అప్పుడే ఆలయానికి వెళ్లిన అసలైన పరమార్థం సిద్ధిస్తుంది. ఇదంతా జరగటం కోసమే ఆలయానికి వెళ్లాలే కానీ మన కోరికల చిట్టా భగవంతుడి ముందు విప్పటానికి కాదు. కష్టాలు చెప్పుకొని కోర్కెలు విన్నవించుకోవటానికి కానప్పుడు గుడికి ఎందుకు వెళ్లాలనే ప్రశ్న కలుగుతుంది.

భగవంతుడికి మన కష్టాలు చెప్పుకోకూడదా? మొక్కుకోవటం తప్పవుతుందా? అంటే%ఔ% అవి ఎంతమాత్రం తప్పు కానే కాదు. కానీ, కేవలం మనకేదో మంచి జరిగితే నీకిది చేస్తానంటూ భగవంతుడితో బేరసారాలాడటం మాత్రం తప్పు. మనకు మంచి జరగాలని, అందుకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని తప్పనిసరిగా కోరుకోవాలి. మన ప్రారబ్ధకర్మల నుంచి విముక్తి కలిగించమని స్వామిని అనేకవిధాలుగా అర్థించాలి కూడా. అయితే ఇవి భక్తినివేదన తీరులో ఉండాలి. అంతేకానీ బేరసారాల మాదిరిగా నాకిదైతే నీకిది అన్నట్టుగా ఉండకూడదు.

ఆలయాలు అనంతమైన శక్తికి కేంద్రాలు. భక్తుడిని భగవంతుడి సన్నిధికి చేర్చే వారధి దేవాలయం. గుడి సందర్శన మనలో చైతన్యాన్ని నింపాలి. దైవికమైన భావనలు మనలో మరింతగా పెరగాలి. ధర్మబుద్ధి ద్విగుణీకృతం కావాలి. ఆలయ సందర్శన మనకు లౌకిక పరిధులు దాటి అలౌకికమైన ఆనందాన్ని కలుగజేయాలి. మనలో సానుకూల శక్తుల్ని మరింతగా వృద్ధి చెందించాలి. మనిషి మనీషిగా మారేందుకు బీజం పడాలి. ఇవన్నీ సాకారం కావటానికే ఆలయానికి వెళ్లాలి. స్వామిని దర్శించుకోవాలి. అభిషేకించాలి. అర్చించాలి. ఇదంతా జరగాలంటే ఆలయ సందర్శనలోని అసలైన ఆశయాన్ని గుర్తించాలి. అందుకు సంబంధించిన విధివిధానాలను పూర్తిగా పాటించాలి.

గుడికి వెళ్లేముందుగా: ఏదైనా గుడికి వెళ్లాలని అనుకున్నప్పుడు ముందుగా కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ఆలయ సందర్శన హడావుడి వ్యవహారం కాకూడదు. ఇంట్లో వారు వెళుతున్నారు కాబట్టి మొహమాటానికి, ఇక తప్పదు అన్నట్టు వెళ్లకూడదు. ఆలయ సందర్శన కూడా ఓ యజ్ఞం. గుడికి వెళ్తున్నామంటే ఓ యజ్ఞాన్ని ప్రారంభిస్తున్నట్లే లెక్క. యజ్ఞదీక్ష తీసుకున్న వ్యక్తి ఎంతటి నియమనిష్ఠలతో ఉంటాడో ఆలయ సందర్శనకు సంకల్పించుకున్న వ్యక్తి అంతే నియమాలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఉండాలి. పరమపవిత్రమైన ఓ కార్యానికి పూనుకొన్న వ్యక్తి ఎంతటి సహృదయంతో, ఎటువంటి వికారాలు లేకుండా ఉంటాడో ఆలయానికి వెళ్లాలనుకున్న వ్యక్తి కూడా అదేవిధంగా ఉండాలి. అప్పుడే దేవాలయాన్ని సందర్శించుకున్న పరమార్థం సిద్ధిస్తుంది. భగవంతుడితో భక్తుడికి అనుబంధం ఏర్పడుతుంది. ఆధునిక పరిభాషలో చెప్పాలంటే ఆలయం ఓ అయస్కాంతక్షేత్రం. ఆ క్షేత్రంలోకి ప్రవేశించటానికి మనకు కొంత శక్తి అవసరమవుతుంది. ఈ శక్తి పాటించే నియమాల ద్వారా మనకు కలుగుతుంది. అయస్కాంతం ఇనుమును మాత్రమే ఆకర్షిస్తుంది. ఇనుము దృఢత్వానికి సంకేతం. భక్తుడు కూడా అంత దృఢమైన మనసుతో ఉండాలి. అప్పుడే భగవచ్ఛక్తి మనల్ని తనవైపు తిప్పుకొంటుంది.

తొలి సోపానం.. శుచిత్వం: ఆలయానికి వెళ్లాలని నిశ్చయించుకున్న వ్యక్తి పూర్తి శుచిగా ఉండాలి. శుచిత్వం అంటే ఆంతరంగికంగానూ, బాహ్యంగానూ రెండు విధాలుగా శుభ్రంగా ఉండాలి. పరిశుభ్రమైన మనసు, శరీరం అద్భుతాలను చేస్తాయి. ఆ విషయాన్ని గుర్తించిన సనాతన భారతీయ సంప్రదాయం శుభ్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చింది. అసూయ, ఆందోళన, అనుమానం, అసహనం, ఈర్ష్య, ద్వేషం, కోపం మొదలైన అవగుణాలు లేని మనసు ఎంతో స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంటుంది. దీన్నే మానసిక శౌచం అంటారు. స్వచ్ఛమైన మనసుతో చేసే పూజ, ధ్యానం, తపం ఎంత చిన్నవైనా అనంతమైన ప్రభావాన్ని కలిగిస్తాయి. అందుకే యోగి వేమన 'చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?' అంటారు. అలాగే మలినాలేవీ శరీరానికి అంటకుండా ఉండేలా స్నానాది విధులు చెయ్యటాన్ని బాహ్యశౌచం అంటారు. భౌతికమైన శుభ్రత మానసిక ఉన్నతికి పునాదిగా నిలుస్తుంది. శారీరకంగా, ఆంతరంగికంగా ఉండే పరిశుభ్రత మనిషికి ఏకాగ్రతను ఇస్తుంది. అతడిని లక్ష్యసాధన వైపు నడిపిస్తుంది.

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపి వా
యస్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ?

నిత్యవిధుల్లో పూజా కార్యక్రమాలన్నీ ఈ శ్లోక పఠనంతోనే ప్రారంభమవుతాయి. భగవంతుడి అనుగ్రహం పొందాలంటే బాహ్య, అంతరంగ శౌచాలు తప్పనిసరి. పుండరీకాక్షుడి (విష్ణుమూర్తి) స్మరణం వల్ల శుచిత్వం వస్తుందని చెబుతుందీ శ్లోకం. బలం, ఆయుష్షు, ఆరోగ్యం, సంతోషం, ఆరోగ్యవంతమైన మనసు%ఔ% ఇవన్నీ శుభ్రత వల్లనే లభిస్తాయని శాస్త్రాలు ఘంటాపథంగా చెబుతున్నాయి. శుభ్రత లేని చోట పరమాత్మ ఉండడు. స్నానం చేసి, పరిశుభ్రమైన వస్త్రాలు ధరించి ప్రార్థన, ధ్యానం లేదా ఆలయ సందర్శన ప్రారంభించాలి. ఇది ఆధ్యాత్మిక సాధనలో తొలిమెట్టు. శాస్త్రగ్రంథాలు కూడా 'శుచిత్వం మాతరూపేణ' అని చెబుతాయి. శుచిత్వం మనకు తల్లివంటిది. తల్లి ఏవిధంగా బిడ్డకు సదా రక్షగా ఉంటుందో, అదేవిధంగా శౌచం కూడా మనల్ని రక్షిస్తుందని భావం.


సంప్రదాయ వస్త్రధారణ: ఆలయానికి వెళ్లాలని నిశ్చయించుకున్న తర్వాత పాటించాల్సిన తొలి నియమం శిరస్నానం చెయ్యటం. దీని ద్వారా శారీరక శుభ్రత సాధించాలి. ఆ తర్వాత శుభ్రమైన పొడివస్త్రాలు మాత్రమే ధరించాలి. గతంలో ఉపయోగించి, ఉతక్కుండా పక్కనపెట్టిన వస్త్రాలు ధరించి ఆలయానికి వెళ్లకూడదు. స్త్రీ పురుషులిద్దరూ శక్తిని బట్టి అవకాశం ఉన్నంతవరకు పట్టువస్త్రాలు, లేదంటే శుభ్రమైన సంప్రదాయ వస్త్రాలు మాత్రమే ధరించాలి. ఇందులో ఎటువంటి మినహాయింపు లేదు.

సంప్రదాయ వస్త్రాలు ధరించటం అర్థం లేని నియమం కాదు. నేటితరం అర్థం చేసుకోలేనంత విజ్ఞానం అందులో ఉంది. సంప్రదాయ వస్త్రధారణ మన మనసును పట్టి ఉంచే కళ్లెంలాగా పనిచేస్తుంది. మనం ధరించే వస్త్రాలు, వాటి రంగు మన మనసు మీద తప్పనిసరిగా ప్రభావం చూపిస్తాయి. ఆధునికత పేరుతో చిత్రవిచిత్రంగా ఉండే వస్త్రాలు ధరిస్తే వాటి ప్రభావం మనసు మీద పడి, మన ప్రవర్తన కూడా విచిత్రంగా ఉంటుంది. మనసు దేనిమీదా స్థిరంగా లగ్నం కాదు. అంతిమంగా భగవంతుడి మీద కూడా మన దృష్టి నిలవదు. ఇటువంటి వస్త్రాలతో గుడికి వచ్చారంటూ చుట్టుపక్కల వారు మనల్ని అదోరకంగా చూస్తారు. ఇది కూడా మన బుద్ధిని ప్రభావితం చేస్తుంది. అధికమైన ధర పెట్టి కొన్న వస్త్రాలు మన పటాటోపాన్ని ప్రకటించి, అహంభావాన్ని పెంచుతాయి. మన ఆలోచనంతా మన వస్త్రాలు, అందమైన అలంకరణ చూసి ఇతరులు ఏమనుకుంటున్నారో అనే భావనతో నిండిపోతుంది. భగవంతుడి సన్నిధిలో ఎటువంటి అహంకార మమకారాలు, వికారాలు పనికిరావు. మన దర్పం, ఆడంబరం స్వామిని మనకు దూరం చేస్తాయి. సర్వసాధారణంగా సంప్రదాయ వస్త్రాలు తెలుపురంగులో ఉంటాయి. తెలుపు స్వచ్ఛతకు చిహ్నం. వస్త్రాలు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయో మన మనసు కూడా అంతే స్వచ్ఛంగా ఉండాలన్న సందేశం ఇందులో దాగుంది. తెలుపురంగు మన బుద్ధిలో ఉండే ప్రకోపాల్ని నియంత్రిస్తుంది. నియంత్రిత బుద్ధి భగవంతుడి మీద మాత్రమే లగ్నమవుతుంది. తద్వారా భగవంతుడి అనుగ్రహానికి చేరువయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. వస్త్రాల తర్వాతి అంశం అలంకరణ. దేవాలయానికి వెళ్లేటప్పుడు విపరీతమైన అలంకరణ పనికిరాదు. మనం వెళ్లేది భగవంతుడి ముందు మోకరిల్లటానికే గానీ సౌందర్యాన్ని ప్రదర్శించటానికి కాదనే విషయాన్ని గుర్తించాలి. సంప్రదాయ వస్త్రాలు ధరించిన తర్వాత స్త్రీ పురుషులిద్దరూ తిలకధారణ తప్పనిసరిగా చెయ్యాలి. తిలకం లేని నొసటితో దైవదర్శనం చెయ్యకూడదు. సంప్రదాయ భేదాలను బట్టి తిలకం, విభూది, తిరునామం%ఔ% ఏదైనా ధరించవచ్చు. తిలకం లేదా కుంకుమ ధారణ చెయ్యటానికి అర్హత లేనివారు విభూది / గంగసింధూరం ధరించాలి. ఏదోఒక తిలకం లేనిదే దైవదర్శనానికి అర్హత కలగదు.

ఆడంబర ప్రదర్శన వద్దు: కుటుంబసభ్యులు లేదా మిత్రులు, బంధువులతో కలిసి ఆలయానికి వెళ్లటం చాలా మంచిది. అయితే ఈ సందర్భంలో మనం ఆడంబరం ప్రదర్శించటం మాత్రం తగదు. ఇటీవలి కాలంలో ఆలయానికి వెళ్లటం కూడా మన హోదాను ప్రదర్శించే చిహ్నంగా మారింది. ఇది పూర్తిగా తగని పని. అత్యంత వినయంగా దైవదర్శన చేసుకోవాలి. స్వామి కోవెల ప్రాంగణంలో ప్రవేశించగానే ఆ స్వామి తప్ప మన వ్యక్తిగత స్థాయి మర్చిపోవాలి. మనసా, వాచా, కర్మణా దైవానికి మనల్ని మనం సమర్పించుకోవాలి. మనలోని అహంకారాన్ని అణచుకుని, స్వామికి శరణాగతి కావటమే దైవదర్శనం అంతరార్థం.


సమర్పణ భావమే ముఖ్యం: పూజాసామగ్రి ఏర్పాటులో ఎలాంటి లోపం చెయ్యకూడదు. అలాగని ఆర్భాటాలు చెయ్యాల్సిన పని కూడా లేదు. మన శక్తి లోపం లేకుండా దైవానికి ఏ వస్తువులు సమర్పించగలమో ఆ వస్తువులన్నిటినీ సిద్ధం చేసుకోవాలి. దైవానికి సమర్పణ చేస్తున్నామనే భావనతో పూజాద్రవ్యాలను ఏర్పాటుచేసుకోవాలి. అటువంటి ద్రవ్యాలతో చేసిన అర్చన మాత్రమే భగవంతుడికి ప్రీతిపాత్రమవుతుంది.

# అమృత ఫలం.. ఐస్ ఆపిల్!



తాటి ముంజలు.. ఎండకాలంలో మాత్రమే లభించే అమృత ఫలాలు. చూసేందుకు తెల్లని మంచు ముద్దలా నోట్లో వేసుకుంటే కరిగిపోయే వీటిని 'ఐస్ యాపిల్' అని పిలుస్తారు. ఎన్నో పోషకాలు, విటమిన్లతో నిండిన ఈ పండ్లు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. తాటి ముంజల్లో యాంటి ఇన్ఫ్లమేటరీ,యాంటిబ్యాక్టీరియల్, యాంటి క్యాన్సర్, యాంటి డయాబెటిక్ లక్షణాలుఅధికం. ఇవి..వివిధ వ్యాధులను దరిచేరనీయకుండా.. మన ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాయి. తాటిముంజల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి, వేసవిలో డీహైడ్రేషన్‌ను సమర్థంగా నివారిస్తాయి. వడదెబ్బకు గురైనవారికి తక్షణ ఉపశమనం అందిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెర పదార్థాలను సమతుల్యం చేస్తాయి. శరీరాన్ని చల్లబరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడతాయి. ఇందులో అధికంగా లభించే ఫైబర్.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇక తక్కువ కేలరీలతో కూడిన తాటిముంజలు బరువు తగ్గడంలోనూ సాయపడతాయి. ముంజల్లో లభించే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటివి శరీరంలో వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేస్తాయి. వీటిని తాటి ముంజలు నిర్మూలిస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. అందుకే, ఐస్ యాపిల్స్‌ను రెగ్యులర్‌గా తినేవారు.. వివిధ క్యాన్సర్ల బారిన పడకుండా ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఇందులోని పొటాషియం.. కాలేయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. ఇక చాలామంది గర్భిణులు మలబద్ధకం, అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటివాళ్లు తాటిముంజలను తీసుకుంటే.. వారి జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అసిడిటీ, మలబద్ధకం తగ్గుముఖం పడతాయి. ఎండల్లో తిరగడం వల్ల ముఖంపై వచ్చే చిన్నచిన్న మొటిమల్లాంటి పొక్కులను తాటి ముంజలు సమర్థంగా అడ్డుకుంటాయి. అయితే, కొందరు ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టును తీసేసి.. కేవలం తెల్లటి పదార్థాన్ని మాత్రమే తింటారు. కానీ, ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, అది ఆరోగ్యానికి మరింత మంచిదంటున్నారు నిపుణులు.

# నోటి దుర్వాసనకు గ్లిజరిన్‌తో చెక్



కన్నీళ్లు కార్చడం కోసం నటులు గ్లిజరిన్ ఉపయోగిస్తారని తెలిసిందే. అదే గ్లిజరిన్ నవ్వులు కూడా తెప్పిస్తుందని తెలుసా? చాలామంది నవ్వలేక ఏడుస్తారు. నవ్వితే నోటి దుర్వాసనతో ఎదుటివాళ్లు ఏమనుకుంటారోనని నవ్వలేరు. నవ్వు ఆపుకోలేక నవ్వితే ఎదుటివాళ్లు నవ్వారని ఏడుస్తారు. ఇలాంటి సంకట స్థితిలో ఆ దుర్వాసనకు విరుగుడు గ్లిజరిన్. నోటి దుర్వాసనతో దీర్ఘకాలంగా బాధపడుతున్న వారికే కాదు వెల్లుల్లి, ఉల్లి తిన్నతర్వాత కూడా నోటి దుర్వాసన వస్తుంది. %ఈ రెండు రకాల దుర్వాసనలకు గ్లిజరిన్ చెక్ పెట్టేస్తుంది. గోరువెచ్చని నీటిలో గ్లిజరిన్ (గ్లిజరాల్) కలిపి కాసేపు పుక్కిలిస్తే దుర్వాసన మాయమైపోతుందట. ఉల్లి, వెల్లుల్లిలో గంధకం (సల్ఫర్) సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు అమైనో ఆమ్లాలు, ఇతర ఆమ్లాలుగా మారతాయి. నోటి దుర్వాసన రావడానికి కారణం ఇవే. గ్లిజరిన్‌తో నోటిని తడపడం వల్ల నోట్లో బ్యాక్టీరియా పెరుగుదల ఆగిపోతుంది. చిగుళ్ల ఆరోగ్యం మెరుగవుతుంది. చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన ఉంటే గ్లిజరిన్‌తో చేసిన మౌత్‌వాష్‌లు, టూత్‌పేస్టులు కూడా మార్కెట్లో ఉన్నాయి. అయితే, నోటి దుర్వాసన పోగొట్టే ప్రయత్నంలో గ్లిజరిన్ గొంతులోకి పోకుండా చూసుకోవాలి. లేదంటే వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, గొంతులో మంట వంటి సమస్యలు వస్తాయి.

# ఈ పొరబాట్లు చేయకండి..



చాలా మందికి టీ అనేది కేవలం ఒక పానీయం కాదు, ఒక అనుభూతి. రోజూ ఎంతో ఆసక్తిగా తాగే ఈ టీలో చేసే కొన్ని సాధారణ తప్పులు మన ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. టీని సరిగ్గా తాగకపోవడం శరీరానికి హానికరం. టీని తరచుగా తాగడం వల్ల, ఖాళీ కడుపుతో తాగడం వల్ల, లేదా ఎక్కువ టీ ఆకులను జోడించడం వల్ల టీ తాగే అలవాటు క్రమంగా శరీరానికి హాని కలిగిస్తుంది. టీ తాగేటప్పుడు ఈ తప్పులు అసలు చేయొద్దని నిపుణులు చెబుతున్నారు.

ఖాళీ కడుపుతో టీ తాగడం : కొంతమంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ తాగుతారు.. ఇది హానికరం. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ సమస్యలు వస్తాయి. ఇది గ్యాస్, బర్నింగ్ సెన్సేషన్, మలబద్ధకం వంటి సమస్యలను కలిగిస్తుంది. కనుక టీ తాగే ముందు గోరువెచ్చని నీరు తాగాలి.

ఎక్కువ సార్లు : టీ ప్రియులు రోజుకు 4, 5 సార్లు లేదా అంతకంటే ఎక్కువ సార్లు టీ తాగుతారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కెఫిన్ పరిమాణం పెరుగు తుంది. దీని వలన నిద్ర లేకపోవడం, భయం, అలసట కలుగుతుంది. అందువల్ల రోజుకు 2 కప్పుల కంటే ఎక్కువ తాగకూడదు. రాత్రి కూడా ఆలస్యంగా టీ తాగకూడదు.

ఘాటైన రుచి : ఘాటైన లేదా బాగా మరిగించిన టీని కొంతమంది ఇష్టపడతారు. ఇలా చేయడం వల్ల టానిన్, కెఫిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి. కాబట్టి టీని ఎక్కువగా మరిగించి.. చాలా చిక్కగా చేయకూడదు.

భోజనం తిన్న వెంటనే : భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ తాగే అలవాటు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే టీ తాగడం వల్ల ఆహారంలో ఉండే ఐరెన్, పోషకాల శోషణ తగ్గుతుంది. టీ తాగాలనుకుంటే భోజనం చేసిన తర్వాత 30–45 నిమిషాల తర్వాత మాత్రమే తాగాలి.

తీపి టీ : ఎక్కువ చక్కెర జోడించిన తీపి టీ కొంతమంది ఇష్టపడతారు. దీంతో టీలో అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెరను కలుపుకుంటారు. అయితే అతిగా తీపి టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి, ఊబకాయం, మధుమేహం సమస్యలు వస్తాయి. వీలైతే టీలో చక్కెరను తగ్గించాలి లేదా బెల్లంని ఉపయోగించాలి.

# ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా



ర్షాల్లో తేమ, నీటి కాలుష్యం వల్ల బ్యాక్టీరియా, కీటకాలు తయారవుతాయి. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తుతాయి. వీటి బారిన పడకుండా ఇంట్లోనే చిన్న చిట్కాలతో బయటపడవచ్చు. అవేంటో చూద్దాం.



తులసి : తులసిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. తులసి ఆకులను తినడం కానీ.. తులసి టీని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ఇంకా ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది.

అల్లం : అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం టీ తీసుకోవడం లేదా ఆహారంలో అల్లం భాగం చేసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది.

వెల్లుల్లి : వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే అల్లిసిన్లో సమృద్ధిగా ఉంటుంది. పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం వంటలో భాగం చేసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లను నివారించవచ్చు. వెల్లుల్లితో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

వేప : వేపలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. వేప ఆకులు లేదా వేప ఆధారిత ఉత్పత్తులను తీసుకోవడం వల్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అలాగే మలేరియా, డెంగ్యూ, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఉండవచ్చు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పరకాల నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పలు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. వరికోలు గ్రామం (నడికుడ మండలం) వోల్లాల లక్ష్మీ – మల్లయ్య గౌడ్ దంపతుల కుమార్తె పూజ – రాజేష్ గౌడ్ ల వివాహ వేడుకలో పాల్గొన్నారు. దామెర మండల కేంద్రం చల్లా యాదమ్మ –కీ.శే. సమ్మయ్య యాదవ్ దంపతుల కుమారు డు అశోక్ – జ్యోతి ల వివాహ వేడుకలో పాల్గొన్నారు.

తీగరాజుపల్లి గ్రామం (సంగెం మండలం) వరికేల సుజాత – కోటేశ్వర్ దంపతుల కుమార్తె అశ్విని – రాజుల వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆత్మీయంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు స్కూల్ బుక్స్ అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి భారత ప్రధాన మంత్రిహాహానరేంద్ర మోదీ గారి 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందర్భంగా బుధవారంహాహామెట్ పల్లి పట్టణంలోని చావిడి చౌరస్తాలో గల డాహాహాఅంబేద్కర్‌హాహావిగ్రహానికి పూలమాల వేసి అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బుక్స్ అందజేసినహాహాబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్‌హాహావారితోపాటు బిజెపి మెట్ పల్లి పట్టణ కౌన్సిలర్లు బొడ్ల రమేష్ అరిసె వనజ మురళి అనూష రాకేష్, మద్దెల లావణ్య సుంకేట విజయ్ రఘు తోకల సత్యనారాయణ ల్లెందుల కృష్ణమాచారి కొల్లేపు శ్రీనివాస బొడ్ల గౌతమ్ గుజ్జు గంగాధర్ అరిగెల అజయ్ సోమిడి సునీతహాహాసుంకె అశోక్ తోగిటి రమేష్, తిరుమల్ తోకల నరేష్,హా హాముక్క నరేష్ మొగిలి పాక రాజయ్య



గుండవేణి శేఖర్‌హాహాతల్లాజి భాస్కర్ ఎదులాపురం కుమార్‌హాహాపడిగేల శ్రీనివాస్ తాళ్లపల్లి సతీష్ గౌడ్ పోతు ప్రసాద్‌హాహాఅంబల్ల జగన్ రాజేష్ మరియు బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేసిన పెరుకారి శ్రీధర్ రావు..



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

హనుమకొండలోని శ్రీ అభయాంజనేయ స్వామి కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ మరియు వరద సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధికారులను కోరారు. కాలనీ సమీపంలోని బొంది వాగు నాలా పూడిక, చెత్త మరియు కలుపు మొక్కలతో నిండిపోవడంతో స్వల్ప వర్షానికే నాలా పొంగిపొర్లి కాలనీలోకి నీరు చేరుతోందని వారు తెలిపారు. దీంతో అనేక ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు.

అలాగే కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు మరియు మురుగునీరు నిల్వ ఉండి అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దోమలు మరియు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కావున బొంది వాగు నాలాను తక్షణమే శుభ్రపరచి పూడిక తొలగిం చాలని, వర్షాకాలంలో నాలా పొంగిపొర్లకుండా చర్యలు తీసుకోవాలని, కాలనీకి శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత మున్సిపల్ అధికారులను కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పేరుకారి శ్రీధర్ రావు, కార్యవర్గ సభ్యులు మరియు కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గాయత్రి మాత జయంతి, గంగావతరణ దినోత్సవం..





ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

శ్రీ గాయత్రి మాత జయంతి, గంగావతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో బుధవారం గాయత్రి మాత భక్తులు ఘనంగా జరుపు కున్నారు. భగీరథుడు గంగను దివి నుండి భువికి తెచ్చిన సందర్భంగా గాయత్రి జ్ఞాన మందిర్ లో వరుణ దేవునికి వానలు కురవాలని గాయత్రి హోమం, వరుణ దేవునికి ప్రత్యేక ఆహుతులు ఇవ్వడం జరిగినది. పోచమల్ల సంపత్, మంచి గంగారం, పోరండ్ల గడ్డమీది గంగాధర్, కనపర్తి నాగభూషణం దంపతులు, అశోక్ గుప్తా దంపతులు, గాడి పెల్లి నాగేశ్వరరావు దంపతులు, మండలూజు భాస్కర్, గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు. తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగి నట్లు అధ్యక్షులు కొమురవెల్లి లక్ష్మీనారాయణ తెలియ జేశారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వేముల నాగలక్ష్మి..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

ధర్మపురి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన శ్రీ బండారి శంకర్, శ్రీమతి దీప దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వేముల నాగలక్ష్మి. ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గృహప్రవేశం నిర్వహించిన కుటుంబ సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మంది లబ్ధిదారులకు ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్ చిపిరిశెట్టి రాజేష్ ,నాయకులు, కుటుంబ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రైవేటీకరణ కోసమే రైతు డిస్కం..

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్




సాయి...ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రాష్ట్రంలో విద్యుత్ రంగంలో డిస్కాంలను ప్రైవేటీకరించే సన్నాహాలు వేగవంతమవు తున్నా యని, విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు రైతులు ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు బుధవారం హనుమకొండలోని సుందరయ్య భవన్ లో టీ. ఉప్పలయ్య అధ్యక్షతన సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది..ఈ సమావేశంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కొత్తగా రైతు డిస్కాం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ దీంతో క్రాస్ సబ్సిడీ రద్దై ప్రజలపై విద్యుత్ భారాలు పడనున్నాయని, స్మార్ట్ మీటర్లు రానున్నాయని దీంతో సామా న్య రైతులు ప్రజలు చిరు వ్యాపారులు విద్యుత్ బిల్లులు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొం టారని ఆయన అన్నారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొచ్చే విధానా లనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేందుకు సన్నద్ధమ వుతున్నది. వీటి ఫలితంగా తెలంగాణలో రైతాంగంతో పాటు, చిరు వ్యాపారులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల యాజమా న్యాలు, కార్మికులు మరియు సాధారణ వినియో గదారులు తీవ్ర ప్రభావానికి గురికాను న్నారని,ఈ ప్రమా దాన్ని ప్రజలకు వివరించి విద్యుత్ సంస్కరణలను వెనక్కి కొట్టేందుకు విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమానికి కార్యాచరణ మూడు సంఘాల ఆధ్వర్యంలో రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, వినియోగదారులతో విశాల ఉద్యమానికి సన్నద్ధం కావాలనీ పిలుపునిచ్చారు..హనుమ కొండ జిల్లాలో జూన్ 30 నుండి జులై 11 వరకు మండల స్థాయిలో సెమినార్లు సదస్సులు కరపత్ర ప్రచారం,జులై నాలుగు న జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సు జులై 10న ఎస్పీ ఆఫీసు ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు రమేష్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా యావత్ ప్రజానీకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# "రాజకీయాల్లో ప్రత్యర్థుల మనసులు" గెలిచిన కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిహాహాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరులు మాట్లాడుతూ మీ అపోజిషన్ లీడర్స్ ని అడిగాను సంజయ్‌హాహాఅవినీతిపరుడా అని వాళ్ళు ఏమన్నారంటే ఆయన పని చేస్తుండా లేదా పక్కన పెడితే అవినీతిపరుడు అంటే మాత్రం మేము ఒప్పుకోము ప్రత్యర్థులు అన్నారు అని విలేకరులు తెలిపారు కోరుట్ల ఎమ్మెల్యే డాహాహాకల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూహాహానేను వందకి వందహాహాశాతం అవినీతి చేసినట్టు ప్రజలకి కనిపించిన రోజుహాహాకేసీఆర్‌హాహాతెలంగాణ రాకపోతే రాళ్లతో కొట్టి చంపమన్నట్టుహాహానేను అవినీతి చేసిన రోజు నన్ను తప్పకుండా రాళ్లతో కొట్టి చంపండి అని మీ ద్వారా మా కోరుట్ల నియోజకవర్గం ప్రజలకు చెప్తున్నా అని కోరుట్ల ఎమ్మెల్యే డాహాహాకల్వకుంట్ల సంజయ్‌హాహాఅన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు వైద్య సిబ్బందితో సమీక్ష చేయడం జరిగినది. పల్స్ పోలియో కార్యక్రమం పల్స్ పోలియోలో నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కలిగించడం జరిగిందని ఈనెల 28వ తేదీన జరుగు పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ విద్య వైద్య శాఖ మున్సిపల్ ఐసిడిఎస్ ఇతర శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించినారు.జిల్లాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని అదేవిధంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో వ్యాక్సిన్ అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లాలో సుమారు 76,367 మంది ఐదు సంవత్సరంలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ ఇస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లాలో 459 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా సుమారు 1836 మంది వైద్య సిబ్బందితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఆశ ఆరోగ్య కార్యకర్తలు వారి పరిధిలోని ఐదు సంవత్సరములు పిల్లల వివరములను సేకరించాలని మొదటి రోజున 100% పూర్తి చేయాలని మిగిలిపోయిన వారికి 29,30 తేదీలలో ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో కార్యక్రమాన్ని అందజేయాలని అప్పుడే పుట్టిన పిల్లలు నిన్న వ్యాక్సిన్ చేసుకున వారు కూడా జ్వరము జలుబుతో బాధపడుతున్న పిల్లలకు కూడా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పోలియో చుక్కలను వేసుకోవచ్చని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అసంక్రమణ వ్యాధులు ఈ ఔషధీ కార్యక్రమం మందుల నిల్వలను పరిశీలించినారు.



అత్యవసర మందులు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచాలని ప్రతి మందుల వివరములను స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించినారు. ప్రతి ఎక్స్పైరీ మందులను బ్లాక్ పెట్టి ద్వారా ప్రక్కన పెట్టి ఉంచాలని రోజువారీగా మందుల నిలువలను నమోదు చేయాలని ఆదేశించినారు.

అసంక్రమ ణ వ్యాధులు బిపి షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారి వివరములను పోర్టల్ లో నమోదు చేయాలని సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్జీవోల సహకార ంతో వైద్య సేవలు అందించడంలో ముందుండాలని వారు ఆదేశించి నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆశ ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది పర్యవేక్షకులు క్షయ వ్యాధి నియంత్రణలో పాల్గొంటున్న వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే ధ్యేయం.. వేధింపుల రహిత సమాజమే లక్ష్యం

## మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్.ఐ. ఉషారాణి



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.ఐ.పి.యస్.డి.ఐ.జి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్. ఐ.పి. యస్. పర్యవేక్షణ లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్.ఐ.ఉషారాణి ఆధ్వర్యంలో తెలంగాణ లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మందమర్రి మండల సమాఖ్య ఉద్యోగులకి మహిళా శక్తి భవనం నందు బుధవారంనాడు మహిళల భద్రతకు సంబంధించి షి టీమ్ సిబ్బంది షి టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ మహిళలకు అమలు చేస్తున్న భద్రత సంబందిత చర్యలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, తీసేయ్ యాప్ షీ టీమ్ లపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరైనా వేధింపులకు గురి చేసినట్లయితే ఎప్పుడూ అందుబాటులో ఉండే రామగుండం షీ టీమ్ నంబర్ కు 6303923700, మంచిర్యాల షి టీమ్ నంబర్ 8712659385 లేదా డయల్ 100 నంబర్ కి ఫోన్ చేయాలని అని సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు ఈ నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.అలాగే సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళు సతీష్, జ్యోతి,మందమర్రి ఏపిఎమ్ చంద్రశేఖర్,అన్ని గ్రామ సంఘాల సెర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com